క్లుప్తంగా

మానవత కార్యాలయ నిర్మాణానికి సిమెంటు వితరణ



మానవత భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాత

పెదపాడు: మానవత శాఖ కార్యాలయ నిర్మాణానికి అప్పనవీడుకు చెందిన వ్యాపారి 100 సిమెంట్ బస్తాలను విరాళంగా అందించారు. తవ్వా కుటుంబరావు సుజాత దంపతులు మానవత చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షుడు చక్కా సుబ్బారావుకు వాటిని బుధవారం అందించారు. మానవత భవన నిర్మాణానికి గన్నవరానికి చెందిన నెక్కంటి చిన సత్యన్నారాయణ రూ.25వేలను విరాళం అందించారు. సంబంధిత సొమ్ము తాలుకా చెక్‌ను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు అందించారు.

భూసార పరీక్షలపై వర్క్‌షాపు



భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న ఏడీ సుబ్బారావు

పెదపాడు: గ్రామాల్లో భూసార పరీక్షలు నిర్వహించాలని ఏలూరు వ్యవసాయశాఖ ఏడీ వై సుబ్బారావు బుధవారం తెలిపారు. పెదపాడు మండలంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద భూసార పరీక్షపై అవగాహన కల్పించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి రైతుల వివరాలు ఆన్‌లైన్ చేయాలన్నారు. విశ్లేషణ కార్డులు వచ్చిన తరువాత రైతులకు అందించి ఎరువుల యాజమాన్యం వివరించాలని చెప్పారు. ఈకార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వీ ప్రదీప్‌కుమార్ పెదపాడు మండలంలోని వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో క్యాపింగ్ వేడుక



నర్సింగ్ విద్యార్థినులతో ఏలూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఉమాశంకరి

దెందులూరు: సేవ, ప్రేమ, ఆదరణకు చిరునామా నర్సింగ్ వృత్తి అని ఏలూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాశంకరి అన్నారు. బుధవారం దెందులూరు బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అధ్యక్షతన 2022-23 సంవత్సర 40 మంది నర్సింగ్ విద్యార్థులకు క్యాపింగ్ సర్మణి జరిగింది. 40 విద్యార్థులు ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శంకరి, పూళ్ళ వైద్యాధికారిణి కళ్యాణి, ఆశ్రం వైద్యాధికారిణి సింధు, దెందులూరు సీహెచ్‌సీ సూపరిండెంట్ డాక్టర్ ప్రియదర్శిని విద్యార్థులకు క్యాపింగ్ అందించారు. త్వరతగతిన స్థిరపడాలని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కరస్పాండెంట్ శుభాకాంక్షలు తెలిపారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు



పెదవేగిలో మట్టి నమూనాల సేకరణ ప్రయోగాత్మకంగా వివరిస్తున్న దృశ్యం

పెదవేగి : భూసార పరీక్షలతో భూమికి రైతులకు మేలు చేకూరుతుందని మండల వ్యవసాయాధికారిణి ఎం ప్రియాంక చెప్పారు. పెదవేగి రైతు భరోసా కేంద్రంలో ఏఓ ప్రియాంక అధ్యక్షతన మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జ్‌లకు భూసార పరీక్షల నిర్వహణపై మండల స్థాయి వర్క్‌షాప్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారిణి ప్రియాంక మాట్లాడుతూ భూసార పరీక్ష చేయించుకుని, ఆ నివేదిక ద్వారా సిఫార్సు చేసిన ఎరువులను రైతులు సరైన సమయంలో సరైన మోతాదులో పంటకు అందించవచ్చని తెలియజేశారు. అనంతరం రైతు పొలంలో మట్టి నమూనా ఎలా సేకరించాలో ప్రయోగాత్మకంగా చూపించారు. రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు/అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ఒక ప్రకటనలో కోరారు. ఉద్యోగులకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో తగినంత బడ్జెట్ కేటాయించి, జీతాలు సకాలంలో చెల్లించే విధంగా ఆర్థిక శాఖకు ఆదేశాలు జారిచేయాలని డిమాండ్ చేశారు.

‘జగనన్నే మా భవిష్యత్తు’కు విశేష స్పందన

దెందులూరు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. బుధవారం చల్లచింతలపూడి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, ఉపసర్పంచ్ కమ్మ నాగు, నాయకులు కమ్మ బ్రహ్మాజీ, రామకృష్ణ, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ పాలనపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో జగనన్న స్టిక్కర్లను అతికించారు.

దోసపాడులో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సీతంపేట, శ్రీరామవరం, గోపన్నపాలెం, జోగన్నపాలెం, రామారావుగూడెం, దెందులూరులో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, సచివాలయ మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గృహసారథులు, వలంటీర్లు సర్వే నిర్వహించారు. నాగులదేవునిలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ చిలకా వెంకటసుబ్బారావు , పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు పాల్గొన్నారు. పోతునూరు కేదవరంలో సర్పంచ్ బోదుల స్వరూప్, తలారి రామకృష్ణ, ఎంపీటీసీ నరేష్, పార్టీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

మా భవిష్యత్తు, నమ్మకం నువ్వే జగన్

పెదవేగి : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం బాపిరాజుగూడెంలో వైసీపీ నాయకుడు వీరమాచినేని నాగబాబు ఆధ్వర్యంలో గృహసారథులు, వలంటీర్లు, వైసీపీ సైనికులు గడపగడపను సందర్శించారు. సంక్షేమ పథకాలు అందని కుటుంబాలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విజయరాయిలో నిర్వహించిన కార్యక్రమంలో బొమ్మారెడ్డి చంద్రారెడ్డి, పులగం వేణుగోపాల్‌రెడ్డి, ఆళ్ళ చంద్రశేఖర రెడ్డి, రెడ్డెం శ్రీనివాసరెడ్డి, లేగల గణపతి, లేగల శివ పాల్గొన్నారు. రాయన్నపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, సర్పంచ్ పర్వతనేని రామదేవి, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, గ్రామ సచివాలయ కన్వీనర్స్, వలంటీర్, గృహ సారథులు, వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



చల్లచింతలపూడిలో మహిళలకు పథకాలు వివరిస్తున్న కామిరెడ్డి నాని, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ



రాయన్నపాలెంలో ప్రజల అభిప్రాయాలు నమోదు చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌బాబు



గుండుగొలనులో స్టిక్కర్ అతికిస్తున్న గొటికిల మురళి, ముదుండి సూర్యనారాయణరాజు

ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ

భీమడోలు: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ నినాదంతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు వెళుతున్నారు. గుండుగొలను, ఎంఎంపురం, పూళ్ల, భీమడోలు, అంబర్‌పేట, ఆగడాలలంకలో ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి అంగీకారంతో ఇళ్లకు జగనన్న ఉన్న ఫొటో స్టిక్కర్‌ను అతికించుకున్నారు. ఎంఎంపురంలో ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తున్నారు. ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణ రాజు, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, నత్తా నాగిని, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, జిల్లా వక్స్‌బోర్డు డైరెక్టర్ ఎండీ జహీర్, కన్వీనర్లు గొటికెల మురళీ, నల్ల శంకర్, నల్ల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జనన్నే మా భవిష్యత్తు

గణపవరం: మండలంలోని సరిపల్లెలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకుడు అల్లాడి రఘు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

చేబ్రోలులో..

ఉంగుటూరు: చేబ్రోలులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముత్త బుజ్జి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, యూత్ మండల అధ్యక్షుడు ఆకులరాజు, మాజీ సర్పంచి కరణం బుజ్జి, వార్డు సభ్యుడు నార్పిన ఆదిలక్ష్మి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసారం ఆధారంగా పంటల దిగుబడి

ఉంగుటూరు: భూసారం ఆధారంగా పంటల దిగుబడి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి బాలిన వెంకటేష్ అన్నారు. బుధవారం ఉంగుటూరులో గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మూడేళ్లకు ఒక సారి భూసార పరీక్ష చేయించాలని తెలిపారు. సేకరించిన మట్టి నమూనాలను వ్యవసాయ శాఖ ద్వారా కృష్ణా జిల్లాలోని గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రానికి పంపి 15 రోజుల్లో ఫలితాలను పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఏవో వెంకటేష్ వివరించారు.

నాగాశ్వని అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

దెందులూరు: గాలాయగూడెంలోని నాగాశ్వని పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను బుధవారం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు ప్రారంభించారు. తొలుత అమ్మవారికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకాలంకరణ చేశారు. గాలాయగూడెం పూజారి వారి ఆడపడుచు నాగాశ్వని అమ్మవారి ఉత్సవాలు వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తామని చైర్మన్ పూజారి అన్నవరం, దుర్గా దంపతులు అన్నారు. 14వ తేదీ మధ్యాహ్నం ఆలయ ఆవరణలో వేలాది మంది భక్తుల సమక్షంలో అగ్నిగుండ ప్రవేశం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు పూజారి శ్రీనివాసరావు, ఏనుగు శివరామకృష్ణ, సొంగా రాము, అందే మహంకాళి, పెద్దిశెట్టి నాని, పూజారి రామచంద్రరావు ఠాగూర్, అచ్చిబాబు ఉన్నారు.

గడపగడపకూ సంక్షేమం.. అడుగడుగునా సంతోషం

గణపవరం: రాష్ట్రంలో మూడేళ్ల జగనన్న పాలన గడపగడపకు సంక్షేమ, ఇంటింటా ఆనందం అన్నట్లుగా సాగుతోందని, అందుకే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఇందుకూరి రామకృష్ణంరాజు అన్నారు. బుధవారం గణపవరం మండలం పిప్పర సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు, ఇందుకూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాల అమలు తీరును పరిశీలించి, లోపాలు సరిదిద్దడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన పథకాలను వివరించి, బ్రోచర్లు అందజేశారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను యజమానుల అనుమతిమేరకు ఆయా గృహాలకు అతికించారు. అవినీతి, లంచం, దళారులు, సిఫార్సులు అనే మాటలు వినిపించని పాలన రాష్ట్రంలో ఉందన్నారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు, యువకులు, వృద్ధులతో వాసుబాబు ప్రభుత్వ పనితీరు, పథకాల అమలుపై పలు ప్రశ్నలు వేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైసీపీ కన్వీనర్ దండు రాము, సర్పంచ్ కాకర బేబీ, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడివీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, పార్టీ నాయకులు కాకర్ల శ్యాం, ముత్యాల రాంబాబు, ఇందుకూరి ప్రకాష్‌రాజు, ముగ్గుళ్ల అప్పారావు, ఐఎస్ఎన్‌రాజు, కొండలరావు పాల్గొన్నారు.



మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు, ఇందుకూరి తదితరులు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

పెదపాడు: ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. ఏపూరులో స్థానిక నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన వ్యక్తికి చెక్కును పంపిణీ చేసారు. మండలంలోని ఏపూరులో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మలిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.4లక్షలు మంజూరయ్యాయి. రూ.4లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి బుధవారం లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ రామకృష్ణ, స్థానిక నాయకులు బెజవాడ శేఖర్, బెజవాడ సత్యన్నారాయణ, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



ఏపూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

అంగన్‌వాడీల్లో ఒంటి పూట తరగతులు

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి ఒంటి పూట బడులను నిర్వహిస్తుంది. దీనితో చిన్నారులు, వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రాల నిర్వహణ తీరును సంబంధిత సూపర్‌వైజర్లు పరిశీలిస్తున్నారు. వాతావరణ పరిస్థితుల్లో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకోవడం, వేసవి తీవ్రత, ఉక్కపోతతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని భావించిన ప్రభుత్వం ప్రభుత్వ బడులకు ఒంటి పూట బడులు ప్రకటించిన నాటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులు, సిబ్బందికి ఒక పూట తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి వారికి మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలి. అనంతరం అంగన్‌వాడీ హెల్పర్లు చిన్నారులను ఇళ్ల వద్దకు తీసుకుని వెళ్లాలి. అనంతరం గర్భిణులకు జగనన్న పోషణ ఆహారాన్ని అందించాలి. బుధవారం గుండుగొలనులోని-24 అంగన్‌వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజర్ కె.కవిత పరిశీలించారు. మిషన్ వాత్సల్య పథకంలో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అంగన్‌వాడీ టీచర్ బోడ రాజమణికి సూపర్ వైజర్ సూచించారు. మండలంలోని 64 అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 ఏళ్ల లోపు చిన్నారులు 840 మంది ఉన్నారని అధికారులు చెబుతున్నారు.



గుండుగొలనులో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణను పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ కె.కవిత

నవరత్న పథకాలు దేశానికే ఆదర్శం

పెదవేగి : రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా 125వ రోజు పెదవేగి మండలం చక్రాయిగూడెం సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకుని, అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు సచివాలయ సిబ్బందికి సూచించారు. స్థానికులు తెలిపిన సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించాలన్నది సీఎం జగన్ లక్ష్యమని ఆయన అన్నారు.

నియోజకవవర్గంలో 174 జగనన్న కాలనీలు

దెందులూరు నియోజకవర్గంలో 174 జగనన్న కాలనీలు నిర్మిస్తున్నామని, సర్వాంగ సుందరంగా ఇళ్లు ముస్తాబవుతున్నాయని అబ్బయ్యచౌదరి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ సింహాద్రి బేబీ, నాయకులు పాకలపాటి ఫిలిప్, గుత్తా ప్రసాద్, ఈడ ప్రసాద్, సప్పా మోహన్ మురళి, ఈడ సూర్యారావు, రాజబోయిన వెంకట దుర్గారావు, బొట్ల రామారావు, వీరంకి ప్రసాద్, వీరమల్లు చిన్న శ్రీనివాసరావు, సిరిబత్తిన శ్రీనివాసరావు, నెక్కలపూడి సుబ్బారావు, మనుబోలు ఈశ్వరరాజు, దొంగల పున్నయ్య, తడిగడప నగేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ రాజ్‌మనోజ్, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా అందించిన పథకాల వివరాలు వెల్లడిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

విద్యార్థికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేత

భీమడోలు: పూళ్ల సచివాలయం వద్ద బుధవారం ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న జోగినీడి యశ్వంత్ కుటుంబానికి ఏలూరుకు చెందిన శ్రీ సాయి హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ప్రతినిధులు రూ.10వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ సుజాత ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. పూళ్లలోని జోగినీడి రామతులసి కుమారుడు యశ్వంత్ మూడో తరగతి చదువుతున్నాడు. గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడికి చెయ్యి విరిగింది. పేద కుటుంబానికి చెందిన రామతులసి ఆపరేషన్ కోసం రూ.60వేల వరకు వెచ్చించింది. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని సంకల్పించిన పూళ్ల ఉన్నత పాఠశాల టీచర్, శ్రీసాయి హెల్పింగ్ హ్యాండ్ సభ్యుడు జి.మోహన్ సంస్థ ప్రతినిధుల దృష్టికి ఈ విషయాన్ని వెళ్లడంతో వారు సాయం అందజేశారు. డీకేఎస్ఎస్ ప్రకాష్, జి.శ్రీనివాసరావు, గంజి రాజు, సనపల రాంబాబు, సీహెచ్ నాగేశ్వరరావు, యుద్ధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం జగన్

- ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి
- ముండూరులో ఈబీసీ నగదు పంపిణీ

పెదవేగి : మహిళల పక్షపాతిగా చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలు లిఖిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. బుధవారం పెదవేగి మండలం ముండూరులో నిర్వహించిన ప్రతిష్టాత్మక వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ మహిళల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని కొనియాడారు. ఈబీసీ నేస్తం పథకం ద్వారా కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన 4,39,068 మంది పేద అక్కచెల్లెమ్మలకు ఇవాళ ఆయన రూ.658.60 కోట్ల ఆర్థిక సాయాన్ని విడుదల చేసి వారి స్వాభిమానానికి, స్వంతంగా ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి అండగా నిలిచారని ఎమ్మెల్యే తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో ఈబీసీ నేస్తం పథకంలో 2,102 మంది అక్కచెల్లెమ్మలకు రూ 3,15,30,000 లబ్ధి పొందారని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, ఎంపీటీసీల కో ఆప్షన్ మెంబర్ పాకలపాటి ఫిలిప్, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ముండూరు సొసైటీ చైర్మన్ చెరుకూరి ప్రసాద్, గుత్తా ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ముండూరులో ఈబీసీ నేస్తం మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

రాష్ట్రస్థాయి వైద్య విద్యార్థుల క్రీడా పోటీల్లో ప్రతిభ

పెదవేగి : రాష్ట్రస్థాయి దంత వైద్య విద్యార్థుల పోటీల్లో మొదటిరోజు సెయింట్ జోసెఫ్ దంత కళాశాల విద్యార్థులు సత్తాచాటారని పీడీ నిట్టా నల్లయ్య చెప్పారు. పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల క్రీడాకారులు ఈనెల 12 నుంచి 16 వరకు డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నారాయణ దంత కళాశాల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో మార్చ్ ఫాస్ట్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించారు. క్రీడాకారులను, ఫిజికల్ డైరెక్టర్ నల్లయ్యను కరస్పాండెంట్, సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ జి మోజెస్ ప్రిన్సిపాల్ ఎస్ స్లీవరాజు అభినందించారు.

సామాజిక సేవలతో సంతృప్తి



గణపవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

గణపవరం: ఇతరులకు సహాయపడటంలో సంతృప్తి లభిస్తుందని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం రాత్రి బువ్వనపల్లి ఈపూరి సత్యనారాయణ ఇంటివద్ద గణపవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవాకార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో గట్టిం మాణిక్యాలరావు, వేణుబాబు, సూర్యనారాయణరాజు, ఆర్‌సీ కాకర్ల వినాయక మాట్లాడారు. వంక రవీంద్రను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్లబ్ తరపున పేదలకు దుప్పట్లు, చీరలు, పంచెలు, పేద, ఒంటరి మహిళలకు గ్రైండర్లు, కుట్టు మెషిన్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చవ్వారవి, రావూరి నాగరాజు, లయన్ జోన్ చైర్మన్ వెల్లంకి నరేష్, జిల్లా చైర్మన్లు కిలారి రవి, కె.సత్యనారాయణమూర్తి, పోశింశెట్టి రామ్మూర్తి, ఉండి, ఆకివీడు, తణుకు, గూడెం, అత్తిలి లయన్స్ క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శులు, గణపవరం లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గోపన్నపాలెం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక

దెందులూరు: మండలంలోని గోపన్నపాలెంకు మరొక ఖ్యాతి దక్కింది. అమెరికాలోని జలజీవన్ మిషన్ సంస్థ సర్వే అనంతరం గోపన్నపాలెం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య, ఎంపీ కోటగిరి శ్రీధర్ ప్రోత్సాహం, కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. గోపన్నపాలెం గ్రామ శివారు ప్రాంతాల్లో తాగునీరు సరఫరా నూరు శాతం అమలు సంతృప్తికరంగా క్లోరినేషన్, లీకులు లేని పైపులైన్ వ్యవస్థ, నిరంతర తనిఖీ, పర్యవేక్షణ ఇతర అంశాల్లో సర్వే చేసి గోపన్నపాలెంను పైలెట్ ప్రాజెక్టును దత్తత తీసుకుంటున్నామని అమెరికాలోని జలజీవన్ మిషన్ ఆర్గనైజర్ మైఖేల్ స్థానిక సర్పంచ్ నాగమల్లేశ్వరికి వివరించారు. సర్పంచ్ బుధవారం మాట్లాడుతూ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడం వెనుక అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు,గ్రామస్తుల సమష్టి కృషి కారణమన్నారు.

ఉపాధి పనుల ప్రారంభం

దెందులూరు: గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు అన్నారు. బుధవారం గాలాయగూడెంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో ప్రజాప్రతినిధులు భూమి పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఎంపీటీసీ సొంగా ప్రమీల, సొసైటీ అధ్యక్షులు తోట అచ్చియ్య, వైఎస్సార్‌సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, నాయకులు బసవయ్య, తోట వెంకన్న పాల్గొన్నారు.